TGTEL/25/A0827

# ప్రజా దివాస్

తెలుగు దినపత్రిక

విలేఖరులు కావలెను

అసలైన అక్షర జ్ఞానాన్ని వెలియజేస్తూ... విలువలతో కూడిన జీవన శైలిలో ప్రేరణ కలిగించే విషయాలపై అవగాహన కలిగిస్తూ... ప్రజల సాధకబాధకాల్లో మమేకమై పరిష్కార మార్గాలపై ప్రేరణ కలిగించాలి అనుకుంటున్నారా..? బాధ్యతాయుతమైన జర్నలిజంలో రాణించాలనుకుంటున్నారా...? అయితే రండి... అక్షరాన్ని అనుకున్న విధంగా రాద్దాం..

సెల్ : 9440060406

నియోజకవర్గ ఇంచార్జ్‌లు, జిల్లా స్టాఫర్‌లు మండల రిపోర్టర్‌లు కావలెను...

సంపుటి : 1 సంచిక :145 prajadivvs57@gmail. com ఆదివారం 12 ఏప్రిల్ 2026 ఎడిటర్: ఎస్ ఎన్ డి మౌనిక రవికుమార్ పేజీలు : 4 వెల : 3/-

## దక్షిణాది రాష్ట్రాలను బలహీన పరచే కుట్ర

- నియోజకవర్గాల పునర్విభజనలో అంతరం
- 2011 జనాభా లెక్కల ఆధారంగా పునర్విభజన సరికాదు
- 42 శాతం రిజర్వేషన్ బిల్లు కేంద్ర వద్ద పెండింగ్
- బీసీ సబ్ ప్లాన్ అంశంపై ఆలోచన చేస్తాం
- రవీంద్రభారతిలో పూలే ద్విశతాబ్ది జయంతి వేడుకల్లో డిప్యూటీ భట్టి



దక్షిణాది రాష్ట్రాలపై కేంద్రం చూపుతున్న వివక్షను ప్రతి ఒక్కరూ గమనించాలని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క అన్నారు. మన దగ్గర పన్నులు వసూలు చేస్తూ ఉత్తరాదికి నిధులు ధారపోస్తున్నారని విమర్శించారు. ఇప్పుడు డిలిమిటేషన్ పేరుతో ఉత్తరాదిలో ఎంపీ స్థానాలను పెంచి దక్షిణాది ప్రాధాన్యతను తగ్గించే కుట్ర జరుగుతోందన్నారు. దక్షిణాది గొంతు నొక్కాలని చూస్తున్న ఈ రాజకీయ కుట్రలను బహుజనులు, ప్రజాస్వామ్యవాదులు ఏకమై తిప్పికొట్టాలన్నారు. సామాజిక మార్పు కోసం అందరూ కలిసి రావాలని పిలుపునిచ్చారు. మహాత్మా జ్యోతిరావు పూలే 200వ జయంతి ఉత్సవాల్లో పాల్గొన్న భట్టి విక్రమార్క.. దేశంలోనే మొదటిసారిగా తెలంగాణలో కులగణన చేపట్టి ఆదర్శంగా నిలిచామన్నారు . బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు అందించాలనే పట్టుదలతో ఢిల్లీ వేదికగా ధర్నా కూడా చేశామని చెప్పారు. కానీ కేంద్ర ప్రభుత్వం మన చట్టాన్ని మిగతా2లో...

## బెంగాల్లో తృణమూల్‌కు ఓటమి భయం

**అందుకు బిజెపిపై దాడులకు తెగిస్తున్నారు**

**బెంగాల్ ప్రచార సభలో ప్రధాని మోడీ**



: పశ్చిమ బెంగాల్‌లో భారతీయ జనతా పార్టీకి పెరుగుతున్న ప్రజా మద్దతును చూసి తృణమూల్ కాంగ్రెస్ (టీఎంసీ) భయాందోళనలో ఉందని ప్రధాన మంత్రి మోదీ అన్నారు. శనివారం రాష్ట్రంలో జరిగిన ఒక బహి రంగ సభలో పాల్గొన్న మోదీ, ప్రస్తుత అధికార పార్టీ తీరుపై తీవ్ర స్థాయిలో విరుచుకుపడ్డారు. రాష్ట్రంలో బీజేపీకి లభిస్తున్న ఆదర ణను చూసి మమతా బెనర్జీ నేతృత్వంలోని మిగతా2లో...

## పార్లమెంట్ ప్రాంగణంలో రాహుల్‌తో మోడీ సంభాషణ



: మహాత్మా జ్యోతిబా పులే 200వ జయంతి సందర్భంగా పార్లమెంటు ప్రాంగణంలో శనివారంనాడు ఆసక్తికర సన్నివేశం చోటుచేసుకుంది. ప్రేరణా స్థల్ వద్ద నివాళులు అర్పించేందుకు వచ్చిన ప్రధానమంత్రి మోదీ, కాంగ్రెస్ నేత రాహుల్ గాంధీ కొద్దిసేపు సంభాషించు కున్నారు. తొలుత ఈ కార్యక్రమానికి వచ్చిన ప్రధాని అక్కడే ఉన్న ఉపరాష్ట్రపతి సీపీ రాధాకృష్ణన్, లోక్‌సభ స్పీకర్ ఓం బిర్లా, రాజ్యసభలో బీజేపీ నేత జేపీనడ్డా, లోక్‌సభలో విపక్ష నేత రాహుల్ గాంధీ తదితరులను పలకరిస్తూ ముందుకు వెళ్లారు. మళ్లీ వెనక్కి వచ్చి రాహుల్‌గాంధీతో ప్రత్యేకంగా మాట్లాడారు. పలు రాష్ట్రాల్లో అసెంబ్లీ ఎన్నికల వేళ ప్రధాన పార్టీల నేతలు ఒకరిపై ఒకరు విమర్శలు గుప్పించుకుంటున్న తరుణంలో ప్రధాని, ప్రతిపక్ష నేత పరస్పరం సంభాషించుకోవడం అందర్నీ ఆకట్టుకుంది. ఇందుకు సంబంధించిన మిగతా2లో...



## చర్చలు విఫలమైతే ఇరాన్‌పై మరిన్ని దాడులు

**- మరోమారు హెచ్చరించిన ట్రంప్**

: ఇరాన్, అమెరికా దేశాల మధ్య రెండు వారాల కాల్పుల విరమణ ఒప్పందం కొనసాగుతున్న వేళ శనివారం పాకిస్థాన్‌లో రెండు దేశాల మధ్య చర్చలకు దిగారు. అమెరికా ఉపాధ్యక్షుడు జేడీ వాన్స్, అమెరికా ప్రత్యేక ప్రతినిధులు స్టీవ్ విట్కాఫ్, జేరెడ్ కుష్నర్‌లు ఇప్పటికే పాకిస్థాన్ చేరుకున్నారు. మిగతా2లో...

## పంటకొనుగోళ్లలో తీవ్ర నిర్లక్ష్యం

- సిద్దిపేట యార్డులో రైతుల ఆందోళన
- సందర్శించిన ఎమ్మెల్యే హరీష్ రావు



2లో

## బిఆర్ఎస్‌లోకి వెళ్లి జీవన్ రెడ్డి తప్పు చేశారు

**కాంగ్రెస్ పట్ల ప్రజల్లో పెరుగుతున్న ఆదరణ: టీపీసీసీ అధ్యక్షుడు మహేశ్ కుమార్ గౌడ్**



కాంగ్రెస్ నుంచి బీఆర్ఎస్‌లో చేరి మాజీ మంత్రి జీవన్ రెడ్డి తప్పుచేశారని టీపీసీసీ అధ్యక్షుడు మహేశ్ కుమార్ గౌడ్ వ్యాఖ్యానించారు. ఇన్నాళ్లూ తమకంటే ఎక్కువగా బీఆర్ఎస్ అవినీతిపై మాట్లాడిన ఆయన ఆ పార్టీతో చేతులు కలపడం బాధాకరమని పేర్కొన్నారు. బీఆర్ఎస్ ముక్కలైందని.. ఆస్తుల కోసం కొట్టుకుంటున్నారని విమర్శించారు. బీజేపీకి తెలంగాణలో ఆదరణ లేదని అన్నారు. శనివారం ములుగు జిల్లాలో మహేశ్ కుమార్ గౌడ్ పర్యటించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ కార్యకర్తల సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. ఇప్పటికే మిగతా2లో...

## పారదర్శకంగానే మేడారం గద్దెల నిర్మాణం

● అవినీతిపై ఆధారాలు ఉంటే చూపాలి ● సెల్‌ఫోన్ కొనుగోళ్లపైనా కువిమర్శలు తగవు ● మంత్రి సీతక్క మరోమారు గట్టిగా జవాబు



: మేడారం సమ్మక్క– సారక్క అమ్మవార్ల గద్దెల పునర్నిర్మాణ పనుల్లో ఎక్కడ అవినీతి జరగలేదని మంత్రి సీతక్క స్పష్టం చేశారు. గ్దదెల పున: నిర్మాణ పనుల్లో అవినీతి జరిగిందని అంటున్నా రని.. ఆధారాలు ఉంటే చూపించాలని ప్రతిపక్షాలకు సవాల్ విసిరారు. అవసరమైతే సీబీఐ విచారణ జరపాలని సూచించారు. శనివారం ములుగులో టీపీసీసీ అధ్యక్షుడు మహేశ్ కుమార్ గౌడ్ శ్రేణులు ఘన స్వాగతం పలికారు. గట్టమ్మ దేవాలయంలో మహేశ్ కుమార్ గౌడ్ ప్రత్యేక పూజలు నిర్వహించారు. గట్టమ్మ దేవాలయం నుంచి భారీ బైక్ ర్యాలీగా ములుగు పట్టణ కేంద్రానికి నాయకులు, కార్యకర్తలు బయలు దేరారు. నాపై తప్పుడు ప్రచారం చేశారు.. ఈ సందర్భంగా కాంగ్రెస్ కార్యకర్తల సమావేశంలో మంత్రి సీతక్క మాట్లాడారు. కాంగ్రెస్ అధికారంలోకి రావడాన్ని బీఆర్ఎస్ నేతలు తట్టుకోలేకపోతున్నారని విమర్శించారు. ఎన్నికల్లో తనను ఓడించేందుకు రూ.వందల కోట్లు ఖర్చుచేశారని, తనపై తప్పుడు ప్రచారం చేశారని ధ్వజమెత్తారు. ఎమ్మెల్యేగా ఉన్నప్పుడు తనను ప్రలోభాలకు గురిచేశారని.. అయినా తాను వారికి లొంగలేదని చెప్పారు. అంగన్‌వాడీ టీచర్లకు ఇచ్చే ఫోన్లలో అవినీతి జరిగిందని...



## హోర్ముజ్ దాటిన మరో భారతీయ నౌక

**కాల్‌ఉప విరమణ తరవాత ఇదే తొలి ప్రయాణం**

: యూఎస్, ఇరాన్ మధ్య కాల్పుల విరమణ ఒప్పందం కుదిరాక తొలిసారిగా ఒక భారత రిజిస్టర్డ్ నౌక హోర్ముజ్ జలసంధిని సురక్షితంగా దాటింది. ఎల్‌పీజీతో బయలుదేరిన జగ్ విక్రమ్ నౌక శుక్రవారం రాత్రి జలసంధిని దాటినట్టు జాతీయ మీడియాలో కథనాలు వెలువడ్డాయి. దీంతో, మార్చి నుంచి ఇప్పటివరకూ హోర్ముజ్‌ను దాటిన భారత సరకు రవాణా నౌకల సంఖ్య 9కి చేరింది. అంతేకాకుండా, ప్రస్తుతం పర్షియన్ గల్ఫ్ జలాల్లో మరో 15 భారత రిజిస్టర్డ్ నౌకలు ఉన్నాయి. ఇవి కూడా త్వరలో

## ఎన్నికలు ఎప్పుడొచ్చనా... అవి కెసిఆర్ ఎన్నికలె

● కెసిఆర్ అధికారంలోకి వచ్చేలా ఫలితాలు ● అనేక హామీలతో డబ్బా కొట్టిన రేవంత్ ● నిరుద్యోగులను మోసం చేసిన ప్రభుత్వం

● ఇబ్రహింపట్నం కార్యకార్యర్తల భేటీలో కెటిఆర్



ఈ అరాచక పాలనను అంతమొంది ంచాలంటే కొత్తతరం నాయకత్వం రావాల్సిన అవసరం ఉందని,. రాబోయే రోజుల్లో ఎన్నికలు ఎప్పుడొచ్చినా అవి కేసీఆర్ ఎన్నికలుగానే ఉంటాయి.. అసెంబ్లీ ఎన్నికలు కాదు. కేసీఆర్ ఎన్నికలే ఈ రాష్ట్రంలో జరుగుతాయని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ స్పష్టం చేశారు. ఇబ్రహీంపట్నం నియోజకవర్గం బీఆర్ఎస్ పార్టీ కార్యకర్తల సమావేశంలో కేటీఆర్ మాట్లాడుతూ.. కేసీఆర్ తిరిగి అధికారంలోకి వచ్చే ఎన్నికలే జరుగుతయని నాకు విశ్వాసం ఉందన్నారు. ఇది నా ఆలోచన కాదు.. రాష్ట్రంలో ఎవరినై నా అన్నా ఎట్లున్నది పరిస్థితి అని అడగండి.

# ఎన్నికలు ఎప్పుడొచ్చినా... అవి కేసీఆర్ ఎన్నికలే

(మొదటి పేజీ తరువాయి)

నేను జగిత్యాలకు పోతే అక్కడ ఓ రైతు సోదరుడు కలిసిండు. అన్న ఎట్లున్నది పరిస్థితి అని అడిగిన. ఆ ఏముంది సార్ మూడు సార్లు రైతు బంధు ఎగ్గొట్టిండు. రూ.27 వేల కోట్లు మిగిలినయి. అందులో నుంచి 20 వేల కోట్లు ఇచ్చి రుణమాఫీ చేసినా అని డబ్బా కొట్టుకుం టున్నడు. మా పైసలు మాకే ఇచ్చి మీదికెల్లి బాకీ ఉన్నడు.. కానీ బయటకు మాత్రం రైతు బంధు ఎగ్గొట్టిన అని చెప్పడు. రుణమాఫీ చేసినా అని చెప్పి.. అది కూడా ఊరిలో చారానా మందికి చేసిండు. బారానా మందికి కాలేదు. అగో గట్లుంది పాలనా అని ఒకే ఒక్కమాటలో రైతన్న చెబుతున్నడని అంటూ ఎద్దేవా చేశారు. ఏ యువకుడినైనా అడగండి రెండు లక్షల ఉద్యోగాలని ఊరించి పెద్ద పెద్ద మాటలు చెప్పి చివరకు మోసం చేసి గద్దెనెక్కి.. ఇంతవరకు రెండున్నర సంవత్సరాల్లో 11 వేల ఉద్యోగాలు కూడా ఇవ్వలేదు. మహిళలకు స్కూటీలు, తులం బంగారం అన్నడు.. నెలకు రూ.2500 ఇస్తా అన్నడు.. అత్తకు రూ.4 వేలు, కోడలుకు రెండున్నర వేలు నోటికి ఎంతొస్తే అంత మాటలిచ్చి మహిళలను మోసం చేసిండు. కేసీఆర్ రాకముందు 200 పెన్షన్ వచ్చేది. కేసీఆర్ దాన్ని రూ.2 వేలు చేసిండు. నవంబర్‌లో అయితే రూ.2వేలు, డిసెంబర్‌లో అయితే 4 వేలు అని చెప్పిండు. ముసలోళ్లను కూడా మోసం చేసిండు. రెండు నెలలు ఇప్పటికీ పెన్షన్ ఎగ్గొట్టిండు. 28 నెలల్లో సాధించింది ఏమైనా ఉందంటే ఒకే ఒక్కటి ఢిల్లీకి పోవుడు. వచ్చుడు.. ఎక్కే విమానం.. పోయే విమానం తప్ప ఈ రాష్ట్రంలో చేసింది మాత్రం ఏమీ లేదన్నాడు. మీ ఎమ్మెల్యే గురించైతే నేను చెప్పే అవసరమే లేదు. ఆయన ఎట్లాంటోడో ఏమేం వసూళ్లు చేస్తడో నాకంటే బాగా మీకే తెలుసు. ఆఖరికి అరటి పండ్ల బండ్లను కూడా విడిచిపెట్టడట అని కేటీఆర్ ఎద్దేవా చేశారు. గట్లాంటోడి గురించి నేను మాట్లాడ కని.. ఒకటి మాత్రం పక్కా. మంచి రెడ్డి లాంటి మంచి నాయకుడిని కోల్పోవడం వల్ల ఆయనకేం నష్టం కాలేదు. ఆయన బాగానే ఉన్నడు.. కానీ నష్టపోయింది ఇబ్రహీం పట్నం ప్రజలు అని గుర్తు చేస్తున్నా. మంచి నాయకుడు కేసీఆర్‌ను కోల్పోయినం. ఇబ్రహీంపట్నంలో మంచి రెడ్డి కిషన్ రెడ్డి లాంటి మంచి నాయకుడిని పోగోట్టు కున్నం. అందుకే ఈ ప్రభుత్వం చేస్తున్న అరాచకలు నా కంటే బాగా మీకే తెలుసనన్నారు కేటీఆర్. కేసీఆర్ నాయకత్వంలో 14 వేల ఎకరాలు సేకరించి గ్రీన్ ఫార్మా సిటీ పెట్టాలని పట్టుబట్టామని అన్నారు. స్టేట్ ఆఫ్ ది ఆర్ట్.. అంటే ప్రపంచంలోనే అత్యున్నతమైన ప్రమాణాలతో స్థానికంగా కాలుష్యమనేది లేకుండా అక్కడే బాగా చేయాలనే ఉద్దేశంతో దాదాపు 7 సంవత్సరాలు కిషన్ రెడ్డి, సబితక్క, నేను కష్టపడి చాలా మందిని ఒప్పించి మెప్పించి కొంత ఇబ్బంది పెట్టి కూడా రైతులకు మొక్కాలే.. తడ్లాండి 14 వేల ఎకరాలు సేకరించినమని చెప్పుకొచ్చారు. అయితే ఇప్పుడేం జరుగుతున్నదో చూస్తున్నామని అన్నారు.

# పూలే ఆశయాలకు కాంగ్రెస్ తూట్లు

**విద్యారంగం పూర్తిగా అస్తవ్యస్తం**

**అక్షరాస్యతలో వెనకబడుతున్న తెలంగాణ**

**కేంద్రమంత్రి బండి సంజయ్ ప్రకటన**

ప్రముఖ

సామాజిక తత్వవేత్త, ఉద్యమకారుడు మహాత్మా జ్యోతిరావు పూలే ద్విశతాబ్ది జయంతి సందర్భంగా కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ ఘనంగా నివాళులర్పించారు. అణచివేతపై తిరుగుబాటుకు కేరాఫ్ అడ్రస్.. బడుగు, బలహీన వర్గాలకు కొండంత ధైర్యం... మహాత్మా జ్యోతి రావు పూలే అని వ్యాఖ్యానించారు. ఈ మేరకు బండి సంజయ్ ఓ ప్రకటన విడుదల చేశారు. ఏ సమాజమైతే చదువు పరంగా, ఆర్థికంగా ఎదుగుతుందో అప్పుడే ఆ సమాజం అభివృద్ధి చెందుతుందని ఆశించిడమే కాకుండా అందుకోసం చివరిదాకా కృషి చేసిన మహనీయుడు పూలే అని కొనియాడారు. ఛత్రపతి శివాజీ మహారాజ్‌ను అభిమానించే జ్యోతిరావు పూలే కుల వివక్షపై అలుపెరగని పోరాటం చేశారని కీర్తించారు. ఆ రోజుల్లోనే వితంతు పునర్వివాహాలు జరపడంతో పాటు బాల్యవివాహాలకు వ్యతిరేకంగా ప్రజల్లో చైతన్యం తీసుకొచ్చారని ప్రశంసించారు. మహిళల చదువు



కోసం నిరంతరం పాటుపడ్డారని తెలిపారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం మాత్రం జ్యోతిరావు పూలే ఆశయాలకు, స్ఫూర్తికి భిన్నంగా పాలన కొనసాగిస్తోందని బండి సంజయ్ అన్నారు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ప్రాతినిధ్యం వహిస్తున్న విద్యాశాఖ పనితీరు దారుణంగా ఉందని తెలిపారు. అక్షరాస్యతలో జాతీయ సగటు కంటే తెలంగాణ పూర్తిగా వెనుకబడి ఉండటం ఆందోళన కలిగిస్తోందని చెప్పారు. ఏళ్ల తరబడి ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలు చెల్లించకపోవడంతో లక్షలాది మంది పేద, మధ్యతరగతి ప్రజలు ఉన్నత చదువులకు దూరమవుతున్నారని చెప్పుకొచ్చారు. ఆరోగ్య శ్రీ బకాయిలు ఏళ్ల తరబడి చెల్లించక పోవడంతో కార్పొరేట్, ప్రైవేట్ ఆస్పత్రులు ఆరోగ్య శ్రీ కార్డుపై చికిత్స చేయించుకోలేని దుస్థితి ఏర్పడిందని తెలిపారు. ప్రభుత్వ భూములను ఎడాపెడా అమ్ముతూ భవిష్యత్తు తరాలకు గజం జాగా కూడా లేకుండా కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తోందన్నారు. ఇకనైనా రేవంత్‌రెడ్డి ప్రభుత్వం పూలే ఆశయాలను మాటల్లో కాకుండా చేతల్లో చూపాలని బండి సంజయ్ కోరారు. పూలే దీనబంధు అనే పత్రికను స్థాపించి బీదల, కార్మికుల సమస్యలను సమాజానికి తెలిసేలా చేశారని బండి సంజయ్ కుమార్ ప్రస్తావించారు. అట్టడుగు వర్గాల్లో విజ్ఞానాన్ని నింపడానికి, పేదలను ఆదుకోవడానికి సర్వస్వం త్యాగం చేసిన మహోన్నతుడు పూలే అని చెప్పారు. భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బీఆర్ అంబేద్కర్ పూలేను గురువుగా ప్రకటించుకు న్నారంటే ఆయన గొప్పదనం ఏంటో అర్థమవుతుందని అన్నారు. సతీమణి సావిత్రీబాయి పూలేతో కలిసి విద్యా ఉద్యమాన్ని ప్రారంభించి ఏకంగా 52 పాఠశాలలను ప్రారంభించి వేలాది మంది పేదలకు అక్షర జా&ఝునాన్ని అందించిన మహనీయుడు జ్యోతిరావు పూలే అని కొనియాడారు. స్వాతంత్ర్యం రాని రోజుల్లోనే నిర్బంధాలను, అణిచివేతలను తట్టుకుంటూ అణగారిన వర్గాల ప్రజల జీవితాల్లో వెలుగులు తెచ్చేందుకు జ్యోతి రావు పూలే చేసిన కృషి చిరస్మరణీయమని కీర్తించారు.

# పంట కొనుగోళ్లలో తీవ్ర నిర్లక్ష్యం

: పంట కొనుగోలు చేయకుండా రేవంత్‌రెడ్డి ప్రభుత్వం నిర్లక్ష్యం వహిస్తోందని మాజీ మంత్రి, సిద్దిపేట బిఆర్ఎస్ ఎమ్మెల్యే తన్నీరు హరీశ్‌రావు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. రాష్ట్ర వ్యాప్తంగా కాంగ్రెస్ ప్రభుత్వ అలసత్వంతో రైతులు ఇబ్బంది పడుతున్నారని ఆగ్రహించారు. శనివారం సిద్దిపేట వ్యవసాయ మార్కెట్ యార్డ్‌ని హరీశ్‌రావు సందర్శించారు. పొద్దు తిరుగుడు, మొక్కజొన్న ధాన్యాన్ని నాలుగు రోజుల నుంచి కొనుగోలు చేయడం లేదని హరీశ్‌రావుకి రైతులు విన్నవించారు. అన్నదాతల సమస్యలు విని అధికారులతో ఫోన్‌లో మాట్లాడి వెంటనే సమస్య పరిష్కరించాలని ఆదేశించారు. పూలే జయంతీ సందర్భంగా రాష్ట్ర ప్రజలకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా హరీశ్‌రావు మీడియాతో మాట్లాడారు. రైతుల పట్ల కాంగ్రెస్ సర్కార్ చిన్నచూపు చూపుతోందని ధ్వజమెత్తారు. నారాయణఖేడ్, ఆదిలాబాద్, నిజామాబాద్ కేంద్రాల్లో మొక్కజొన్న కొనుగోలు సెంటర్‌లను ఎందుకు ప్రారంభించలేదని ప్రశ్నించారు. వెంటనే కొనుగోలు సెంటర్‌లు ప్రారంభించి మద్దతు ధర ఇవ్వాలని డిమాండ్ చేశారు. మార్కెట్ యార్డ్‌లను అధికారులు సందర్శించాలని అన్నారు. చాలా చోట్ల కొనుగోలు సెంటర్‌లు ప్రారంభించకపోవడంతో తక్కువ ధరకు అమ్ముకుని రైతులు నష్టపోతున్నారని చెప్పారు. సీఎం రేవంత్‌రెడ్డి పంట మార్పిడి చేయమని చెబుతున్నారు.. కానీ రైతులు పంట మార్పిడి చేస్తే వాటిని కొనే దిక్కు లేదన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం రైతులను ఇబ్బంది పెడుతోందని అయ్యారు. పలు జిల్లాల్లో వడగళ్ల వర్షాల వల్ల పంట నష్టపోయిన రైతులను ఆదుకోవాలని డిమాండ్ చేశారు. రైతులకు సమయానికి రైతు బంధు ఇవ్వాలని కోరారు. బీసీలను రేవంత్‌రెడ్డి ప్రభుత్వం దగా చేసిందని దుయ్యబట్టారు. బీసీ డిక్లరేషన్ పేరుతో రేవంత్‌రెడ్డి బీసీలను మోసం చేశారని ఆగ్రహించారు. కేసీఆర్ హయాంలో అన్ని కుల వృత్తులను ప్రోత్సహించామని చెప్పుకొచ్చారు. బీసీ విద్యార్థుల ఫీజు రీయింబర్స్‌మెంట్‌ను వెంటనే కాంగ్రెస్ ప్రభుత్వం విడుదల చేయాలని హరీశ్‌రావు డిమాండ్ చేశారు.


# పారదర్శకంగానే మేడారం గద్దెల నిర్మాణం

(మొదటి పేజీ తరువాయి)

అవినీతి చేయలేదని స్పష్టం చేశారు. రూ.11,650లకు ఫోన్లు కొంటే.. రూ.14000వేలని ప్రచారం చేస్తున్నారని మంత్రి సీతక్క ఆగ్రహించారు. ఇష్టానుసారంగా ఆరోపణలు చేసే ప్రతిపక్షాలకు మంత్రి సీతక్క వార్నింగ్ ఇచ్చారు. ఏది పడితే అది మాట్లాడితే ఊరుకోం.. చట్టపరమైన చర్యలు తప్పవు. దమ్ముంటే మీ ఆరోపణలు నిరూపిం చండంటూ సవాల్ విసిరారు. ములుగులో పోషణ పక్వాడ సందడి కార్యక్రమాన్ని ప్రారంభించారు మంత్రి సీతక్క. ఈ సందర్భంగా గత ప్రభుత్వ వైఫల్యాలను ఎండగట్టారు. గత ప్రభుత్వ హయాంలో అంగన్‌వాడీల పరిస్థితి అత్యంత దయనీయమన్నారు సీతక్క. కరెంటు లేదు, తాగునీరు లేదు, కనీస మౌలిక సదుపాయాలు లేవన్నారు. రాష్ట్రవ్యాప్తంగా 12,500 అంగన్‌వాడీలకు భవనాలే లేకపోయినా నాటి పాలకులు పట్టించుకోలేదన్నారు. కానీ తమ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే మార్పు మొదలైందదన్నారు. ఇప్పటికే రెండు వేల కొత్త అంగన్‌వాడీ భవనాల నిర్మాణానికి నిధులు మంజూరు చేశామని చెప్పారు. కేవలం పౌష్టికాహారం అందించడమే కాదు.. అంగన్‌వాడీలను సకల సౌకర్యాలతో 'ప్రీ-ప్రైమరీ స్కూల్స్'గా తీర్చిదిద్దుతుంటే.. అది ఓర్వలేక కొన్ని పార్టీలు అసత్య ఆరోపణలు చేస్తున్నాయని విమర్శించారు సీతక్క. ఇక సెల్ ఫోన్ల కొనుగోలుపై క్లారిటీ ఇస్తూ.. కేంద్ర ప్రభుత్వ మార్గదర్శకాలకు అనుగుణంగానే ఐదుగురు నిపుణులైన అధికారుల కమిటీ పర్యవేక్షణలో అత్యంత పారదర్శకంగా టెండర్లు నిర్వహించామని స్పష్టం చేశారు. విమర్శలు పక్కన పెట్టి ప్రజా సంక్షేమమే ధ్యేయంగా ముందుకు సాగుతామని సీతక్క చెప్పారు.

# నేడు ఇంటర్ ఫలితాలు విడుదల

**● అధికారికంగా ప్రకటించిన బోర్డు**




తెలంగాణ ఇంటర్ పరీక్ష ఫలితాల విడుదలకు రంగం సిద్ధమైంది. ఇంటర్ ప్రథమ, ద్వితీయ సంవత్సరాల ఫలితాలను ఆదివారం విడుదల చేయనున్నట్లు ఇంటర్ బోర్డు అధికారికంగా ప్రకటించింది. ముఖ్యమంత్రి చేతుల మీదుగా ఈ ఫలితాలు విడుదల కానున్నాయి. ఈ ఏడాది ఫిబ్రవరి 25 నుంచి మార్చి 18 వరకు ఇంటర్ పరీక్షలు జరగ్గా.. రాష్ట్రవ్యాప్తంగా దాదాపు తొమ్మిదిన్నర లక్షల మందికి పైగా విద్యార్థులు హాజరయ్యారు. వెబ్‌సైట్‌లలో విద్యార్థులు తమ రోల్ నంబర్ ఎంటర్ చేయడం ద్వారా ఒక్క క్లిక్‌తోనే రిజల్ట్స్‌ని పొందొచ్చు. మరోవైపు, ఇంటర్ విద్యార్థులు తమ రిజల్ట్స్‌ని నేరుగా తమ వాట్సప్ ద్వారా డౌన్‌లోడ్ చేసుకొనే సదుపాయాన్ని కూడా రాష్ట్ర ప్రభుత్వం కల్పిస్తోంది. ఈ ఫలితాల కోసం మీ సేవా కేంద్రాలకు వెళ్లాల్సిన అవసరం లేకుండా.. వాట్సప్‌లోనే పొందేలా ఏర్పాటు చేసింది. స్మార్ట్ ఫోన్‌లలో 80969 58096 నంబర్‌ను సేవ్ చేసుకొని 'హాయ్' అని టైప్ చేయడం ద్వారా ఫలితాలు చెక్ చేసుకోవచ్చు.

# బెంగాల్లో తృణమూల్‌కు ఓటమి భయం

(మొదటి పేజీ తరువాయి)

ప్రభుత్వం భయాందోళనలకు గురవుతోందని ప్రధాని పేర్కొన్నారు. ఓటమి భయంతోనే టీఎంసీ నేతలు అరాచకాలకు పాల్పడుతున్నారని ఆయన విమర్శించారు. బీజేపీ అధికారంలోకి వస్తే మహిళలకు భద్రత కల్పిస్తామని, రాజకీయ హింసలో పాల్గొన్న వారిపై చర్యలు తీసుకుంటామని ఆయన తెలిపారు. పూర్బ బర్ధమాన్‌లో జరిగిన ఎన్నికల ర్యాలీలో ప్రధాని మాట్లాడుతూ.. 'పశ్చిమ బెంగాల్ నుంచి చొరబాటుదారులందరినీ తరిమేస్తాం. అలాంటి వారికి మద్దతునిచ్చి, వారు ఇక్కడ స్థిరపడటానికి సహాయపడిన వారిపై కూడా చర్యలు తీసుకుంటాం. అమాయక ప్రజలపై, రాజకీయ ప్రత్యర్థులపై దాడులకు పాల్పడిన వారిని చట్టం ముందు నిలబెడతాం. అవినీతి, శాంతిభద్రతలపై శ్వేతపత్రాన్ని విడుదల చేస్తాం. ప్రతి టీఎంసీ గూండా, సిండికేట్, అవినీతిపరుడైన ఎమ్మెల్యే లేదా మంత్రిపై చట్టప్రకారం చర్యలు తీసుకుంటాం. రాజకీయ హింసపై విచారణ జరిపేందుకు, విశ్రాంత సుప్రీంకోర్టు న్యాయమూర్తి నేతృత్వంలో ఒక విచారణ కమిషన్‌ను ఏర్పాటు చేస్తాం. ఇప్పుడు అమలు అవుతున్న పథకాలను బీజేపీ అడ్డుకోదు. మేం అధికారంలోకి వస్తే తొలి కేబినెట్ సమావేశంలోనే పశ్చిమ బెంగాల్‌లో ఆయుష్మాన్ భారత్ ఆరోగ్య పథకాన్ని అమలు చేస్తాం' అని అన్నారు. కాగా, పశ్చిమ బెంగాల్‌లో ఏప్రిల్ 23, 29 తేదీలలో రెండు దశల్లో అసెంబ్లీ ఎన్నికలు జరగనున్నాయి. మే 4న ఓట్ల లెక్కింపు జరుగుతుంది.

# పార్లమెంట్ ప్రాంగణంలో రాహుల్‌తో మోడీ సంభాషణ

(మొదటి పేజీ తరువాయి)

వీడియో ఇప్పుడు వైరల్ అవుతోంది. ఇటీవల కాలంలో పలు పబ్లిక్ స్పీచ్‌లు, రాజకీయ ర్యాలీల్లో మోదీ, రాహుల్ మధ్య విమర్శలు చోటుచేసుకున్నాయి. మోదీ రాజీపడే నేత అని, మన విదేశాంగ విధానం మోదీ పర్సనల్ పాలసీగా మారిందని, ఆయన ఏమి చేయాలో ఏమి చేయకూడదో ట్రంప్ నిర్దేశిస్తురటారని రాహుల్ విమర్శలు గుప్పించారు. రాహుల్ విమర్శలను మోదీ తిప్పికొట్టుతూ, ఆయనొక స్వయం ప్రకటిత రాజకుమారుడని చురకలు వేశారు. తాజాగా వీరిద్దరు ముచ్చటించుకోవడం ఆసక్తికర పరిణామంగా చ ఎప్పుకోవాలి.

# చర్చలు విఫలమైతే ఇరాన్‌పై మరిన్ని దాడులు

(మొదటి పేజీ తరువాయి)

ఇరాన్ ప్రతినిధులు కూడా ఇస్లామాబాద్ వచ్చేశారు. ఈ చర్చలు ఎలాంటి ఫలితాలను ఇస్తాయన్న దానిపై యావత్ ప్రపంచం ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తోంది. ఇరాన్‌తో అమెరికా చర్చలు జరపనున్న వేళ అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ మరోమారు ఇరాన్‌కు సీరియస్ వార్నింగ్ ఇచ్చారు. అంతర్జాతీయ జలమార్గాలను బ్లాక్ చేయడం తప్ప.. ఇరాన్ దగ్గర మరో అస్త్రం లేదని అన్నారు. హోర్ముజ్ జలసంధిని తెరవాలన్నది తమ డిమాండ్ అని తేల్చి చెప్పారు. చర్చలు విఫలమైతే ఇరాన్‌పై మరిన్ని దాడులు చేస్తామని అన్నారు. అత్యుత్తమ ఆయుధాలతో సైన్యం ఇరాన్‌పై దాడి చేయడానికి సిద్ధంగా ఉందని తెలిపారు. ఇరాన్ బలగాలు సైనికంగా ఓడిపోయాయని అన్నారు. ఇరాన్ దగ్గర అణ్వాయుధాలు ఉండకూడదని స్పష్టం చేశారు. ర్చల ఫలితంతో సంబంధం లేకుండా.. హోర్ముజ్ జలసంధి దానంతట అదే తెరుచుకుంటుందని, త్వరలోనే హోర్ముజ్ జలసంధి తెరుచుకునేలా చేస్తామని అన్నారు. కాగా, ఇరాన్‌తో చర్చల నేపథ్యంలో ట్రంప్ తన సొంత సోషల్ మీడియాప్లాట్ ఫామ్ ది ట్రూత్‌లో ఇరాన్‌పై ఆగ్రహం వ్యక్తం చేస్తూ వరుస పోస్టులు పెడుతున్నారు. శుక్రవారం పెట్టిన ఓ పోస్టులో.. 'ఇరాన్ యుద్ధం చేసే దానికంటే.. ఫేక్ న్యూస్ మీడియాను, పబ్లిక్ రిలేషన్స్‌ను హ్యాండిల్ చేయటంలో అద్భుతమైన ప్రతిభ కనబరుస్తోంది' అంటూ వ్యంగ్యాస్త్రాలు సంధించారు.

# హోర్ముజ్ దాటిన మరో భారతీయ నౌక

(మొదటి పేజీ తరువాయి)

తూర్పున ఉన్న గల్ఫ్ ఆఫ్ ఒమాన్ జలాల్లో ప్రయాణిస్తోంది. ఈ నౌకలో సుమారు 20 వేల టన్నుల ఎల్‌పీజీ ఉన్నట్టు సమాచారం. మధ్యస్థాయి సరకు రవాణా సామర్థ్యం కలిగిన ఈ నౌక ముంబైలోని గ్రేట్ ఈస్టర్న్ కంపెనీకి చెందినది. మరికొన్ని రోజుల్లో ఈ నౌక భారత్‌కు చేరుకుంటుంది. గల్ఫ్‌లో ఉద్రిక్తతలు మొదలైన నాటి నుంచీ అనేక నౌకలు హోర్ముజ్‌కు పశ్చిమాన ఉన్న పర్షియన్ గల్ఫ్ జలాల్లో నిలిచిపోయాయి. జగ్ విక్రమ్‌తో పోలిస్తే రెండింతల సామర్థ్యం ఉన్న గ్యాస్ క్యారియర్లు కూడా వీటిల్లో ఉన్నాయి. ఇక ప్రస్తుతం పర్షియన్ గల్ఫ్‌లోని భారత నౌకల్లో ఒక ఎల్‌పీజీ ట్యాంకర్, నాలుగు ముడి చమురు ట్యాంకర్లు, ఒక ఎల్ఎన్‌జీ క్యారియర్, ఒక కెమికల్ ఉత్పత్తుల ట్యాంకర్, మూడు కంటెయినర్ ట్యాంకర్లు, రెండు బల్క్ క్యారియర్లు ఉన్నాయి. వీటితో పాటు కొన్ని ట్యాంకర్లకు మరమ్మతులు జరుగుతున్నట్టు సమాచారం.

# దక్షిణాది రాష్ట్రాలను బలహీన పరచే కుట్ర

(మొదటి పేజీ తరువాయి)

ఆమోదించకుండా కాలయాపన చేస్తోందన్నారు. తెలంగాణ గడ్డపై సామాజిక న్యాయమే లక్ష్యంగా.. ప్రజా ప్రభుత్వం ముందుకు సాగుతోందన్నారు. సీఎం రేవంత్ నాయకత్వంలో, సామాజిక స్పృహతో కూడిన పాలనను అందిస్తున్నామని అన్నారు భట్టి విక్రమార్క. మహాత్మా జ్యోతిరావు పూలే ఆశయాలను ఊపిరిగా తీసుకుని కుల వివక్ష లేని సమాజం కోసం మేము అడుగులు వేస్తున్నామన్నారు భట్టి. ఆనాడు పూలే లాంటి మహనీయులే వివక్షకు గురైనా భవిష్యత్ తరాల కోసం వారు వేసిన పునాదులే మార్గదర్శకాలన్నారు భట్టి.

# బిఆర్ఎస్‌లోకి వెళ్లి జీవన్ రెడ్డి తప్పు చేశారు

(మొదటి పేజీ తరువాయి)

బిఆర్ఎస్‌లోకి వెళ్లిన వారి గతి ఏమయ్యిందో చూశామని అన్నారు. బిఆర్ఎస్‌లో కుటుంబానికే ప్రాధాన్యమని అన్నారు. కాంగ్రెస్ పట్ల ప్రజల్లో రోజురోజుకూ ఆదరణ పెరుగుతోందన్నారు. ఉన్నఫలంగా ఎన్నికలు జరిగితే కాంగ్రెస్ 100స్థానాల్లో గెలుస్తుందని మహేశ్ కుమార్ గౌడ్ ధీమా వ్యక్తం చేశారు. దశా, దిశా లేకుండా పదేళ్లు కేసీఆర్ పరిపాలన చేశారని, రూ.8 లక్షల కోట్లు అప్పు చేశారని ఆరోపించారు. రాష్ట్రంలో ఆర్థిక ఇబ్బందులు ఉన్నా ప్రజలకు ఇచ్చిన వాగ్దానాలను తమ ప్రభుత్వం నిలబెట్టుకుంటుందని తెలిపారు. కాంట్రాక్టర్లు ఇచ్చే డబ్బులతో జేబులు నింపుకోవడంతోనే కాళేశ్వరం కూలిపోయిందని మహేశ్ కుమార్ గౌడ్ విమర్శలు చేశారు.

# 20న మోతిలో బీఆర్ఎస్ భారీ బహిరంగ సభ



జగిత్యాల జిల్లా మోతెలో ఈ నెల 20వ తేదీన కేసీఆర్ భారీ బహిరంగ సభ జరగనుంది. ఈ సందర్భంగా సభాస్థలని పార్టీ జిల్లా అధ్యక్షుడు విద్యాసాగర్‌రావు, ఎమ్మెల్యే కల్వంకుట్ల సంజయ్, మాజీ మంత్రులు కొప్పుల ఈశ్వర్, జీవన్ రెడ్డి, మాజీ జడ్పీ చైర్‌పర్సన్ దావ వసంత, తుల ఉమ పరిశీలించారు. ఈ సందర్భంగా విద్యాసాగర్‌రావు మాట్లాడుతూ.. ఈ నెల 20న మోతెలో కేసీఆర్ భారీ బహిరంగ సభ ఉండబోతుందని తెలిపారు. లక్షకు పైగా జనాభాకు అనుగుణంగా సభాస్థలిని ఏర్పాటు చేస్తున్నామని పేర్కొన్నారు.

# నన్ను దేవుడే పంపించిండు అన్నా.. కేసీఆర్ తో భేటీలో జీవన్ రెడ్డి భావోద్వేగం

**జగిత్యాల/ప్రజాదివాస్ ఏప్రిల్ 10** భారత రాష్ట్ర సమితి అధినేత కె. చంద్రశేఖర్ రావుతో మాజీ మంత్రి తాటిపర్తి జీవన్ రెడ్డి ఎర్రవల్లి నివాసంలో మర్యాదపూర్వక భేటీ అయ్యారు. నివాసానికి చేరుకున్న జీవన్ రెడ్డికి పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పుష్పగుచ్ఛం అందించి సాదరంగా ఆహ్వానించారు. నిరంతరం తన నియోజకవర్గం, జిల్లా ప్రజలు, రైతుల గురించి ఆలోచించే రైతు నాయకుడు జీవన్ రెడ్డి, తెలంగాణ సాధకుడు కేసీఆర్ ల కలయిక సందర్భంగా అక్కడ భావోద్వేగ వాతావరణం నెలకొంది.కేసీఆర్ ను కలిసిన సందర్భంగా జీవన్ రెడ్డి భావోద్వేగానికి లోనై మనసులోని మాటను పంచుకున్నారు. "తెలంగాణకు నష్టం జరుగుతున్న సమయంలో మీతో కలిసి పనిచేయాల్సిన అవసరమున్నది. మీతో కలిసి పనిచేయమని దేవుడే నన్ను మీ దగ్గరికి పంపించిండు అన్నా.. చాలా గ్యాప్ తర్వాత ఇన్నాల్లకైనా మీతో కలిసి పని చేసే అవకాశం రావడం సంతోషంగా ఉంది" అంటూ తన భావాలను వ్యక్తపరిచారు.జీవన్ రెడ్డిని అనునయిస్తూ కేసీఆర్ వారిని అప్యాయంగా దగ్గరికి తీసుకున్నారు. హృదయపూర్వక ఆలింగనం చేసుకొని, దుశ్శాలువాతో సన్మానించి సాదరంగా ఆహ్వానించారు. అనంతరం జరిగిన ఇష్టాగోష్టి తర్వాత జీవన్ రెడ్డి బృందానికి కేసీఆర్ లంచ్ ఆతిథ్యం ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మాజీ మంత్రులు కొప్పుల ఈశ్వర్, గంగుల కమలాకర్, ప్రశాంత్ రెడ్డి, ఎమ్మెల్సీ ఎల్ రమణ, ఎమ్మెల్యే డాక్టర్ కె. సంజయ్, మాజీ ఎంపీ జోగినపల్లి సంతోష్ కుమార్, మాజీ ఎమ్మెల్యే కె. విద్యాసాగర్ రావు, దావ వసంత సురేష్, పార్టీ నేతలు గ్యాదరి బాలమల్లు, మారెడ్డి శ్రీనివాస్ రెడ్డి, రాగిడి లక్ష్మారెడ్డి మరియు జీవన్ రెడ్డి తనయులు పాల్గొన్నారు.




# కెసిఆర్ కప్ -క్రికెట్ టోర్నమెంట్ ప్రారంభం

**- రాజన్న సిరిసిల్ల జిల్లా ముస్తాబాద్ మండల కేంద్రంలో**
**- కెసిఆర్ కప్ క్రికెట్ టోర్నమెంట్ ట్రాస్ వేసి ప్రారంబించడం జరిగింది**



**ముస్తాబాద్ / ఏప్రిల్ 10 ప్రజా దివాస్** రాజన్న సిరిసిల్ల జిల్లా ముస్తాబాద్ మండల కేంద్రంలో కెసిఆర్ కప్ టోర్నమెంట్, గవర్నమెంట్ జూనియర్ కాలేజీ ఎదురుగ సమ్మక్క- సారలమ్మ ప్రాంగణంలో క్రికెట్ గ్రౌండ్ లో కెసిఆర్ కప్ క్రికెట్ టోర్నమెంట్ ను ట్రాస్ వేసి ప్రారంభించిన నాఫ్స్కొబ్ చైర్మన్ శ్రీ కొండూరు రవీందర్ రావు రాజన్న సిరిసిల్ల జిల్లా టిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు తోట అగన్న టిఎస్పిఎస్సి సభ్యులు డాక్టర్ ఎర్రవెల్లి చంద్రశేఖర్ రావు, సెస్ డైరెక్టర్ సందుపట్ల అంజిరెడ్డి, మాజీ చైర్మన్, మాజీ ఎంపీపీ అక్కరాజు శ్రీనివాస్, ముస్తాబాద్ మండల పార్టీ అధ్యక్షులు భోంపేల్లి సురేందర్ రావు,ముస్తాబాద్ పట్టణ పార్టీ అధ్యక్షులు ఏద్దండి నర్సింహా రెడ్డి,ఉమ్మడి కరీంనగర్ జిల్లా మాజీ కో అప్షన్ మెంబర్ సర్వర్, మాజీ ఏ ఎం సి చైర్మన్లు యాది మల్లేష్, శీలం జనాభాయ్,మహిళా నాయకురాలు కుర్ర సావిత్రి, మాజీ సర్పంచ్ నల్ల నర్సయ్య మాజీ మండల కో అప్షన్ మెంబర్ అన్వర్,ముస్తాబాద్ సర్పంచ్ మట్టా వెంకటేశ్వర్ రెడ్డి, ముస్తాబాద్ మండల సర్పంచ్ ల ఫోరమ్ అధ్యక్షులు చిగురు నరేష్, మాజీ సర్పంచ్ రవీందర్ రెడ్డి, గాడిచర్ల దేవయ్య, పార్టీ నాయకులు మెంగని మనోహర్,ముస్తాబాద్ మండల యూత్ అధ్యక్షులు శీలం స్వామి ముస్తాబాద్ పట్టణ మాజీ అధ్యక్షులు రచమడుగు సంతోష్ రావు,గూడూరి భరత్, పార్టీ నాయకులు పడిగే ఆంజనేయులు,కోడె శ్రీనివాస్ ,టిఆర్ఎస్ పార్టీ సోషల్ మీడియా వారియర్స్ పరిదిపేట వెంకటేష్,బద్ది పడిగే నందు, వార్డు మెంబర్లు మోతె రవీందర్, శీలం పద్మ వెంకటేష్, శివ కేశవ ఆలయ చైర్మన్ శేరయ్య, ముక్క మల్లయ్య గణేష్,యాదగిరి ఎండీ జాహింగిర్, ప్రశాంత్,అమర్,గ్రామ శాఖ అధ్యక్షులు ఎనగందుల నర్సింలు,వెంకటేష్,బాలయ్య ,వంగూరి దిలీప్, పార్టీ నాయకులు కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు బీ ఆర్ ఎస్ పార్టీ నాయకులు మాజీ ప్రజా ప్రతినిధులు.పార్టీ కుటుంబ సభ్యులు బిఆర్ఎస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు



# బోయినిపల్లి: కుటుంబ కలహాలతో వ్యక్తి ఆత్మహత్య.. తడగొండలో విషాదం

కుటుంబ సమస్యల కారణంగా మనస్తాపానికి గురైన ఓ యువకుడు ఉరివేసుకుని ఆత్మహత్య చేసుకున్న ఘటన బోయినపల్లి మండలం తడగొండ గ్రామంలో చోటుచేసుకుంది. ఎస్సై ఎన్. రామకాంత్ తెలిపిన వివరాల ప్రకారం..తడగొండ గ్రామానికి చెందిన ఎండి రఫీక్ (28) ఉపాధి నిమిత్తం తన భార్యతో కలిసి ఆర్మూర్ ప్రాంతంలో నివసిస్తూ, అక్కడ ఒక చికెన్ సెంటర్‌లో పనిచేస్తున్నాడు. అయితే, కొంతకాలంగా కుటుంబ విషయమై భార్య మరియు ఆమె తల్లిదండ్రులతో రఫీక్‌కు విభేదాలు నడుస్తున్నాయి. ఈ గొడవలతో తీవ్ర మానసిక వేదనకు గురైన రఫీక్, ఈ నెల 7వ తేదీన తన స్వగ్రామమైన తడగొండకు వచ్చాడు. గ్రామంలోని తన నివాసానికి చేరుకున్న రఫీక్, ఇంటి వెనుక భాగం నుండి లోపలికి ప్రవేశించి రేకుల షెడ్డులోని ఇనుప రాడుకు చీరతో ఉరివేసుకుని ప్రాణాలు విడిచాడు. గురువారం (ఏప్రిల్ 9) సాయంత్రం సుమారు 7 గంటల సమయంలో మృతుడి బంధువులు ఇంటికి వెళ్లి చూడగా, లోపలి నుండి దుర్వాసన రావడంతో అనుమానం వచ్చి పరిశీలించారు. ఈ




క్రమంలో రఫీక్ మృతదేహం వేలాడుతూ కనిపించింది. మృతుడి సోదరుడు ఎండి షారుక్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు బోయినపల్లి ఎస్సై ఎన్. రామకాంత్ కేసు నమోదు చేసుకుని దర్యాప్తు ప్రారంభించారు.

# పూలే 199వ జయంతి వేడుకలను నిర్వహించిన వేములవాడ డివిజన్ అంబేద్కర్ సంఘం నాయకులు

వేములవాడ పట్టణంలోని తెలంగాణ చౌక్ వద్ద దేశ తొలి సంఘ సంస్కర్త మహాత్మ జ్యోతిరావు పూలే 199వ జయంతి వేడుకలను వేములవాడ డివిజన్ అంబేద్కర్ సంఘం అధ్యక్షులు దుమ్మ ఆనంద్ ఆధ్వర్యంలో శనివారం ఘనంగా నిర్వహించారు. మహాత్మ జ్యోతిరావు పూలే చిత్రపటానికి పూలమాలలు వేసి నాయకులు నివాళులర్పించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ మహాత్మ జ్యోతిరావు పూలే సమాజంలో అణగారిన వర్గాల అభ్యున్నతి కోసం, మహిళా విద్యాభివృద్ధి కోసం నిరంతరం పోరాడిన మహానుభావుడని పేర్కొన్నారు. సమాజంలో సమానత్వం, విద్యా ప్రాధాన్యత, సామాజిక న్యాయం కోసం ఆయన చేసిన కృషి చిరస్మరణీయమని అన్నారు. అణగారిన వర్గాలకు విద్యను అందించేందుకు ఆయన చేసిన ఉద్యమాలు సమాజంలో మార్పుకు దారితీశాయని, మహిళల విద్య కోసం ఆయన ప్రారంభించిన పాఠశాలలు చరిత్రలో ప్రత్యేక స్థానాన్ని సంపాదించాయని నాయకులు తెలిపారు. మహాత్మ జ్యోతిరావు పూలే ఆశయాలు నేటి యువతకు మార్గదర్శకమని, ఆయన చూపిన సమానత్వ మార్గంలో సమాజం ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో వేములవాడ డివిజన్ అంబేద్కర్ సంఘం అధ్యక్షులు దుమ్మ




ఆనంద్, మాజీ జెడ్పిటిసి నాగం కుమార్, నీరేటి శ్రీనివాస్, మైలారం రాము, సంటి ఏసుదాసు, మెట్ట దేవానంద్, ఆవునూరు ప్రభాకర్, ఎలుగందుల బిక్షపతి, గసికంటి ప్రభాకర్, ఎరెల్లి నారాయణ, గుండ థామస్, గుడిసె మనోజ్ కుమార్, మూలే కిషోర్, జింక శ్రీధర్, శేఖర్ సేనాపతి, గుండేటి రాజు, గుడిసె అరుణ్ కుమార్, చంద్రగిరి ప్రశాంత్, దోమకొండ మహేందర్, జింక రవి మరియు ప్రజా సంఘాల నాయకులు పాల్గొన్నారు.

# రాజన్న సిరిసిల్ల జిల్లా కాంగ్రెస్ ఉపాధ్యక్షుడిగా పిల్లి కనకయ్య నియామకం

**మండల అధ్యక్షుడి నుంచి జిల్లా స్థాయికి:**
**పిల్లి కనకయ్య సేవలకు గుర్తింపు**
**విప్ ఆది శ్రీనివాస్ ఆశీస్సులతో జిల్లా పదవి..**
**పార్టీ బలోపేతమే లక్ష్యమన్న పిల్లి కనకయ్య**




**వేములవాడ/ప్రజాదివాస్ ఏప్రిల్ 10** రాజన్న సిరిసిల్ల జిల్లా కాంగ్రెస్ కమిటీ ఉపాధ్యక్షుడిగా వేములవాడ అర్బన్ మండలం రుద్రవరం గ్రామానికి చెందిన పిల్లి కనకయ్య నియమితులయ్యారు. ఈ మేరకు తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు బి. మహేష్ కుమార్ గౌడ్ అధికారికంగా ఉత్తర్వులు జారీ చేశారు. జిల్లా అధ్యక్షుడు సంగీతం శ్రీనివాస్ ప్రతిపాదనల మేరకు ఈ నియామకం తక్షణమే అమలులోకి వచ్చిందని ప్రకటించారు. ?ప్రస్తుతం వేములవాడ అర్బన్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడిగా బాధ్యతలు నిర్వహిస్తున్న పిల్లి కనకయ్య, తన పదవీ కాలంలో అర్బన్ మండల వ్యాప్తంగా పార్టీ బలోపేతానికి విశేషమైన కృషి చేశారు. కార్యకర్తలను సమన్వయం చేస్తూ, క్షేత్రస్థాయిలో పార్టీకి బలమైన పునాది వేయడంలో ఆయన కీలక పాత్ర పోషించారు. ఆయన సేవా దృక్పథాన్ని, పార్టీ పట్ల ఉన్న అంకితభావాన్ని గుర్తించిన అధిష్టానం ఈ కొత్త బాధ్యతలను అప్పగించింది. తన నియామకానికి సహకరించిన ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ తో పాటు జిల్లా అధ్యక్షుడు సంగీతం శ్రీనివాస్, రాష్ట్ర అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ లకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు. భవిష్యత్తులోనూ అదే స్ఫూర్తితో పని చేస్తూ జిల్లాలో పార్టీ విజయానికి తన వంతు కృషి చేస్తానని ఈ సందర్భంగా పిల్లి కనకయ్య హామీ ఇచ్చారు. పిల్లి కనకయ్యకు జిల్లా స్థాయి పదవి దక్కడం పట్ల వేములవాడ పట్టణ, అర్బన్ కాంగ్రెస్ శ్రేణులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

# కొండాపూర్ చౌడలమ్మ జాతరలో రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ ప్రత్యేక పూజలు







**కొనరావుపేట మండలం/ప్రజాదివాస్ ఏప్రిల్ 10**
రాజన్న సిరిసిల్ల జిల్లా కొనరావుపేట మండలం కొండాపూర్ గ్రామంలో అత్యంత వైభవంగా జరుగుతున్న శ్రీ చౌడలమ్మ తల్లి జాతర మహోత్సవంలో రాష్ట్ర ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ పాల్గొన్నారు. గ్రామానికి చేరుకున్న ఆయనకు ఆలయ కమిటీ సభ్యులు మరియు స్థానిక నాయకులు ఘనస్వాగతం పలికారు. అనంతరం అమ్మవారిని దర్శించుకున్న విప్, ఆలయంలో నిర్వహించిన ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా పండితులు ఆయనకు తీర్థప్రసాదాలు అందజేసి, ఆశీర్వచనం గావించారు.ఈ సందర్భంగా ఆది శ్రీనివాస్ గారు మాట్లాడుతూ, గ్రామ ప్రజలందరూ సుఖసంతోషాలతో ఉండాలని, అమ్మవారి కృపాకటాక్షాలు అందరిపై ఉండాలని కోరుకున్నట్లు తెలిపారు. మన సంస్కృతీ సంప్రదాయాలకు ప్రతీకలైన ఇలాంటి జాతరలు గ్రామాల మధ్య ఐక్యతను పెంపొందిస్తాయని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, ఆలయ కమిటీ బాధ్యులు, మరియు భారీ సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

## నూతన దంపతులకు పెళ్లికానుక అందజేసిన 2వ వార్డు కౌన్సిలర్

**- పెళ్లి పందిట్లో 10,016 /-రూ.,అందజేసిన కౌన్సిలర్ ఏనుగు జ్యోతి తిరుపతిరెడ్డి**



**వేములవాడ ప్రజాదివాస్ ఏప్రిల్ 10** వేములవాడ మున్సిపల్ పరిధిలోని శాత్రాజ్‌పల్లి గ్రామంలో శుక్రవారం జరిగిన వివాహ వేడుకలో 2వ వార్డు కౌన్సిలర్ ఏనుగు జ్యోతి తిరుపతిరెడ్డి నూతన దంపతులకు పెళ్లికానుకగా ?10,016 (పదివేల పదహారు రుపాయలు)లను అందజేశారు. గడ్డం అంతగిరి--రాజేశ్వరి దంపతుల కుమార్తె అఖిల వివాహానికి హాజరైన కౌన్సిలర్ ఈ సందర్భంగా తమ వంతు సహాయం చేశారు. ఈ సందర్భంగా కౌన్సిలర్ ఏనుగు జ్యోతి తిరుపతిరెడ్డి మాట్లాడుతూ, తమ వార్డు పరిధిలో జరిగే ప్రతి ఆడబిడ్డ వివాహానికి ?10,016(పదివేల పదహారు రుపాయలు)లను అందజేయాలని నిర్ణయించుకున్నట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో బార్ అసోసియేషన్ అధ్య క్షులు గుడిసె సదానందం గుడిసె శంకర్(ఏజెంట్),మెట్ట దేవానంద్,రేగుల రాజేశం,భుపేందర్ రెడ్డి,చల్ల చంద్రయ్య,గుడిసె నాగరాజు,గుడిసె దాసు,సుద్దాల బాలయ్య,మల్లారపు తిరుపతి, విక్కుర్తి సాయి,సందరగిరి ప్రకాశ్,బావండ్ల శ్రీనివాస్,గుడిసె శంకర్,లింగంపల్లి అంజయ్య,గుండు రాజయ్య పాల్గొన్నారు.

## వేములవాడ రాజన్న క్షేత్రంలో సినీ నటుడు సాయి ధరమ్ తేజ్ ప్రత్యేక పూజలు




**వేములవాడ/ప్రజాదివాస్ ఏప్రిల్ 10**
దక్షిణ కాశీగా ప్రసిద్ధి గాంచిన వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి వారి క్షేత్రంలో సినీ సందడి నెలకొంది. ప్రముఖ టాలీవుడ్ హీరో సాయి ధరమ్ తేజ్ శుక్రవారం ఈ పుణ్యక్షేత్రాన్ని సందర్శించి మొక్కులు చెల్లించుకున్నారు. రాజన్న అనుబంధ దేవాలయమైన శ్రీ భీమేశ్వర స్వామి వారిని దర్శించుకున్న ఆయనకు ఆలయ అధికారులు, అర్చకులు ఘనంగా స్వాగతం పలికారు. భీమేశ్వరాలయ గర్భాలయంలో స్వామి వారికి జరిగిన ప్రత్యేక పూజలు, అభిషేకాల్లో సాయి ధరమ్ తేజ్ పాల్గొన్నారు. అనంతరం అర్చకులు ఆయనకు వేద మంత్రాలతో ఆశీర్వచనం పలికి, ఆలయ మర్యాదల ప్రకారం శాలువాతో ఘనంగా సత్కరించారు. స్వామి వారి లడ్డూ ప్రసాదాన్ని, తీర్థాన్ని అందజేశారు. మెగా హీరో రాక విషయం తెలుసుకున్న అభిమానులు, భక్తులు ఆలయ పరిసరాలకు పెద్ద ఎత్తున చేరుకున్నారు. తనను చూడటానికి వచ్చిన వారందరికీ సాయి ధరమ్ తేజ్ అభివాదం చేస్తూ ముందుకు సాగారు. క్షేత్ర దర్శనం తనకెంతో ప్రశాంతతను ఇచ్చిందని, స్వామి వారి ఆశీస్సులు అందరిపై ఉండాలని ఈ సందర్భంగా ఆయన ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఆలయ సిబ్బంది, ఇతర ప్రముఖులు పాల్గొన్నారు.

## ఇంటర్మీడియట్ ప్రవేశాలకు దరఖాస్తుల ఆహ్వానం

**ముస్తాబాద్/ ఏప్రిల్ 10 ప్రజా దివాస్** గురుకులాల్లో విద్య సంవత్సరం 2026-27 కొరకు సీఈఓ లు, రెగ్యులర్ జూనియర్ కళాశాలలు, వృత్తి విద్య మరియు సైనిక కళాశాలలో 1వ సంత్సరం లో ఇంటర్మీడియట్ ప్రవేశాలాకై దరఖాస్తుల ఆహ్వానం తేది 06/04/2026 నుండి 25/04/2026 వరకు 2026-27 విద్య సంవత్సరం కొరకు తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల విద్యాలయాలయిన సిఒఇలు, రెగ్యులర్ జూనియర్ కాలేజీలు, వృత్తివిద్య మరియు సైనిక కళాశాలలలో జూనియర్ ఇంటర్మీడియట్ ప్రవేశాలకై ప్రవేశ పరీక్ష (౮+టాఔ= =జీజజు -2026) నిమిత్తం అర్హులైన మరియు ఆసక్తిగల అభ్యర్థుల నుండి ఆన్-లైన్ దరఖాస్తులు కోరబడుతున్నవి. ప్రవేశ పరీక్ష 13-5-2026 (బుధవారం) ఉ.10.00 గం. నుండి మ.1.00 గం. వరకు నిర్వహించబడుతుంది. ప్రాస్పెక్టస్ మరియు ఇతర వివరాల కొరకు http://rjcet.telangana.gov.in ంప్రదించండి...రెగ్యులర్ ప్రాతిపదికన 2025-26 విద్యా సంవత్సరంలో ఐసీ ఎస్ ఈ / సీబీస్ఈ ద్వారా 10వ (లేదా) 2026 మార్చిలో ాూజ పబ్లిక్ పరీక్షలకు హాజరవుతున్న అభ్యర్థులు6-4-2026 నుండి 25-4-2026 వరకు వరకు ఆన్లైన్లో దరఖాస్తు చేయుటకు అర్హులు. ఇతర వివరాల కొరకు దరఖాస్తుదారులు సమీప టీజీస్వర్ జూనియర్ కళాశాలలలో సంప్రదించవచ్చునని. ముస్తాబాద్ సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాల/కళాశాల ప్రిన్సిపాల్ ఎం ఉదయ్ కుమార్ ఒక ప్రకటనలో తెలిపారు.

## తెలంగాణ బీసీ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో పూలే 199వ జయంతి వేడుకలు

### విద్యతోనే అణగారిన వర్గాలకు న్యాయం: బత్తుల మహేందర్ యాదవ్




**వేములవాడ/ప్రజాదివాస్ ఏప్రిల్ 11** వేములవాడ పట్టణంలో మహాత్మ జ్యోతిరావు పూలే 199వ జయంతి వేడుకలను తెలంగాణ బీసీ సంక్షేమ సంఘం రాజన్న సిరిసిల్ల జిల్లా అధ్యక్షులు బత్తుల మహేందర్ యాదవ్ ఆధ్వర్యంలో శనివారం అత్యంత ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పూలే చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం బత్తుల మహేందర్ యాదవ్ మాట్లాడుతూ.. అణగారిన వర్గాల ఆశాజ్యోతి, గొప్ప సంఘసంస్కర్త మహాత్మ జ్యోతిరావు పూలే అని కొనియాడారు. అట్టడుగు వర్గాలకు న్యాయం జరగాలంటే అది కేవలం విద్య ద్వారానే సాధ్యమని ఆ రోజే చాటి చెప్పిన మహనీయుడని, మహిళా అభ్యున్నతి కోసం మొట్టమొదటి పాఠశాలను స్థాపించిన ఘనత ఆయనకే దక్కుతుందని పేర్కొన్నారు. పూలే ఆశయాలను స్ఫూర్తిగా తీసుకుని బీసీ వర్గాల అభివృద్ధికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో బీసీ సంక్షేమ సంఘం టౌన్ యూత్ అధ్యక్షులు బండారి గవాస్కర్, నియోజకవర్గ యూత్ అధ్యక్షుడు మొగిలి కరుణాకర్, అర్బన్ మండల అధ్యక్షుడు పార్వతి మహేష్, బోయిన్పల్లి మండల అధ్యక్షుడు దయ్యాల రాజశేఖర్, జిల్లా కార్యదర్శి కోక్కుల సత్యనారాయణ, రాష్ట్ర నాయకులు వాసం మల్లేశం యాదవ్, జిల్లా ఉపాధ్యక్షులు హరీష్, సిద్దు మరియు పలువురు బీసీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# మహాత్మ జ్యోతిబాపూలే జయంతి వేడుకలు

**ముస్తాబాద్/ ఏప్రిల్ 11 ప్రజా దివాస్** రాజన్న సిరిసిల్ల జిల్లా కేంద్రంలో గల మహాత్మా జ్యోతిరావు పూలే జయంతి సందర్భంగా మండల ముదిరాజ్ సంఘం అధ్యక్షులు విట్టల్ ఆధ్వర్యంలో విగ్రహానికి పూలమాలలు వేసి స్వీట్లు పంచుకొని ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మహాత్మ జ్యోతిరావు పూలే (1827--1890) మహారాష్ట్రకు చెందిన గొప్ప భారతీయ సంఘ సంస్కర్త, రచయిత మరియు బహుజన విద్యావేత్త. కుల వివక్ష, అంటరానితనం మరియు స్త్రీలపై వివక్షకు వ్యతిరేకంగా పోరాడిన ఆయన, సావిత్రిబాయి పూలేతో కలిసి 1848లో బాలికల కోసం మొదటి పాఠశాలను స్థాపించారు.'సత్యశోధక్ సమాజ్' స్థాపించి సమాజ సేవకు జీవితాన్ని అంకితం చేశారు.జ్యోతిరావు పూలే జననం: ఏప్రిల్ 11, 1827న మహారాష్ట్రలోని సతారా జిల్లాలో జన్మించారు.సామాజిక కృషి: కుల వ్యవస్థను, మనుస్మృతిని వ్యతిరేకించారు. అణగారిన వర్గాలు మరియు స్త్రీల విద్యాభివృద్ధికి కృషి చేశారు.సత్యశోధక్ సమాజ్: అణగారిన వర్గాలకు (శూద్ర, అతిశూద్ర) సామాజిక న్యాయం కల్పించడం కోసం 1873లో ఈ సమాజాన్ని స్థాపించారు. రచనలు: "గులాంగిరి" (బానిసత్వం), "షెత్కర్యాచా అసుద్" (రైతు ఆవేదన), "త్రితియ రత్న" వంటి ప్రముఖ గ్రంథాలను రాశారు. సామాజిక విప్లవానికి చేసిన కృషికి గాను మే 11, 1888న ముంబై ప్రజలు ఆయనకు 'మహాత్మా' బిరుదును ప్రదానం చేశారు.మరణం: నవంబర్ 28,



1890న పూణేలో మరణించారు. ప్రధాన సంస్కరణలు:స్త్రీ విద్య కొరకు భార్య సావిత్రిబాయితో కలిసి బాలికల కోసం పాఠశాలలు ప్రారంభించారు.విధవా పునర్వివాహాలు: విధవల కోసం ఆశ్రమాలు, పునర్వివాహాలను ప్రోత్సహించారు.అంటరానితనం నిర్మూలన: దళితులు, బడుగు వర్గాల హక్కుల కోసం పోరాడారు. మహాత్మా జ్యోతిరావు పూలే అణగారిన వర్గాల విముక్తి కోసం పోరాడిన తొలితరం నాయకులలో ఒకరు ఈ కార్యక్రమంలో అన్ని వర్గాల సంఘాల నాయకులు కార్యకర్తలు అభిమానులు పలు రాజకీయ పార్టీల వివిధ హోదాలో ఉన్న నాయకులు కార్మికులు కర్షకులు పాల్గొన్నారు

# హైటెక్ సిటీలో 'హెర్నియా 360' వైద్య విజ్ఞాన సదస్సు

**కొంపల్లి 'శ్రీ నందక అడ్వాన్స్డ్ సర్జరీ హాస్పిటల్' ఆధ్వర్యంలో నిర్వహణ**


**లైవ్ సర్జరీల ద్వారా యువ వైద్యులకు అంతర్జాతీయ స్థాయి శిక్షణ**

**మూడు రోజుల పాటు కొనసాగనున్న మెడికల్ కాన్ఫరెన్స్**



**హైదరాబాద్, ఏప్రిల్ 11 ప్రజా దివాస్**
వైద్య రంగంలో వస్తున్న అత్యాధునిక మార్పులను, విశేష పరిశోధనలను యువ వైద్యులకు చేరువ చేసే లక్ష్యంతో నగరంలో 'హెర్నియా 360' అంతర్జాతీయ స్థాయి సదస్సు ఘనంగా ప్రారంభమైంది. హైటెక్ సిటీలోని శిల్పకళా వేదిక వేదికగా ఏప్రిల్ 10 నుండి 12 వరకు మూడు రోజుల పాటు ఈ కార్యక్రమం జరగనుంది. కొంపల్లిలోని శ్రీ నందక అడ్వాన్స్డ్ సర్జరీ హాస్పిటల్ ఈ సదస్సు నిర్వహణలో కీలక పాత్ర పోషిస్తోంది. ఆకర్షణీయంగా లైవ్ సర్జరీ శిక్షణ ఈ సదస్సులో ప్రధాన ఆకర్షణగా లైవ్ సర్జరీ సెషన్లు నిలిచాయి. శ్రీ నందక హాస్పిటల్ నుండి నేరుగా శస్త్రచికిత్సలను హైటెక్ సిటీలోని సదస్సు వేదికకు లైవ్ స్ట్రీమింగ్ చేస్తున్నారు. దీని ద్వారా జూనియర్ వైద్యులు రోబోటిక్ మరియు లాపరోస్కోపిక్ విధానాలలో మెళకువలను ప్రత్యక్షంగా చూస్తూ, నిపుణుల ద్వారా తమ సందేహాలను నివృత్తి చేసుకుంటున్నారు. కీలక బాధ్యతల్లో డాక్టర్ ప్రవీణ్ కె. కొడురు శ్రీ నందక అడ్వాన్స్డ్ సర్జరీ హాస్పిటల్ మెడికల్ డైరెక్టర్ డాక్టర్ ప్రవీణ్ కె. కొడురు ఈ సదస్సుకు ఆర్గనైజింగ్ ట్రెజరర్గా వ్యవహరిస్తున్నారు. దేశవ్యాప్తంగా నాలుగు ప్రముఖ ఆసుపత్రులు సంయుక్తంగా నిర్వహిస్తున్న ఈ భారీ కార్యక్రమంలో కొంపల్లి ప్రాంతానికి చెందిన ఆసుపత్రి ప్రాతినిధ్యం వహించడం గమనార్హం.





**వైద్య నిపుణుల హెచ్చరిక: హెర్నియాపై నిర్లక్ష్యం వద్దు**
సదస్సులో పాల్గొన్న ప్రముఖ సర్జన్లు హెర్నియా వ్యాధిపై ప్రజలకు పలు కీలక సూచనలు చేశారు. గుర్తింపు.శరీరంలో అసాధారణ వాపు, నొప్పి ఉంటే వెంటనే వైద్యులను సంప్రదించాలి. ఆధునిక చికిత్స,ఇప్పుడు ఓపెన్ సర్జరీల అవసరం లేకుండా రోబోటిక్ పద్ధతిలో అతి తక్కువ రక్తస్రావంతో చికిత్స అందుబాటులోకి వచ్చింది.?ప్రమాదం సకాలంలో చికిత్స తీసుకోకపోతే 'స్ట్రాంగులేటెడ్ హెర్నియా'గా మారి ప్రాణాపాయం సంభవించవచ్చు. నివారణ,పీచు పదార్థాలు తీసుకోవడం, బరువును నియంత్రించుకోవడం ద్వారా హెర్నియాను నివారించవచ్చు. ఈ కార్యక్రమంలో డాక్టర్ అంజూమ్ ఆఫషా, డాక్టర్ ఋషికేష్, డాక్టర్ ఉదయకిరణ్, డాక్టర్ భాస్కర్ రెడ్డి, డాక్టర్ గంగ శంకర్, డాక్టర్ రేగినాల్డ్, డాక్టర్ ప్రశాంత్ రెడ్డి మరియు కలకత్తాకు చెందిన డాక్టర్ మండహారర్ తదితరులు పాల్గొన్నారు. అంతర్జాతీయ స్థాయి వైద్య ప్రమాణాలను స్థానిక వైద్యులకు పరిచయం చేస్తున్న డాక్టర్ ప్రవీణ్ బృందాన్ని పలువురు అభినందించారు. మరింత సమాచారం కోసం www.hernia360.org వెబ్సైట్ను సందర్శించవచ్చు.

# రుద్రవరంలో ఘనంగా పూలే జయంతి వేడుకలు: పూలే ఆశయ సాధనే లక్ష్యమన్న సర్పంచ్ ఊరాడి సునీత రాజిరెడ్డి

**వేములవాడ/ప్రజాదివాస్ ఏప్రిల్ 11**
వేములవాడ అర్బన్ మండలం రుద్రవరం గ్రామంలో మహాత్మ జ్యోతిరావు పూలే 199వ జయంతి వేడుకలు సర్పంచ్ ఊరాడి సునీత రాజిరెడ్డి ఆధ్వర్యంలో అత్యంత ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పూలే విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం సర్పంచ్ ఊరాడి సునీత రాజిరెడ్డి మాట్లాడుతూ.. సామాజిక సమానత్వం కోసం, అణగారిన వర్గాల విద్యాభివృద్ధి కోసం తన జీవితాన్ని ధారపోసిన మహనీయుడు మహాత్మ జ్యోతిరావు పూలే అని కొనియాడారు. దేశంలో మహిళా విద్యకు పునాది వేసిన వ్యక్తిగా ఆయన సేవలు చిరస్మరణీయమని, పూలే ఆశయాలను ప్రతి ఒక్కరూ స్ఫూర్తిగా తీసుకోవాలని ఆమె పిలుపునిచ్చారు. సమాజంలోని వివక్షను రూపుమాపి, చదువు ద్వారానే అభివృద్ధి సాధ్యమని నమ్మిన ఆయన మార్గంలో నడవడం మనందరి బాధ్యత అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ బెజుగం మహేష్, వార్డు సభ్యులు స్వరూప నరేష్, ఎరుకల రజిత కిషన్, పార్వతి భూమేష్ గౌడ్, సంతపురి లావణ్య మహేందర్ రెడ్డి, తాడెం లత శ్రీనివాస్, కట్ట



సంపత్, బాణాల రాజు, గుండెల్లి శ్రీనివాస్, వంకాయల మహేశ్వర్ పాల్గొన్నారు. మార్కెట్ కమిటీ డైరెక్టర్ కత్తి కనకయ్య, ముదిరాజు కుల సంఘ సభ్యులు, మాజీ ఎంపీటీసీలు, మాజీ సర్పంచ్లు, మాజీ సింగిల్ డైరెక్టర్లు, మాజీ వార్డ్ మెంబర్లు, గ్రామ ప్రజలు మరియు ప్రజాప్రతినిధులు అందరూ పాల్గొని పూలే ఆశయాలను స్మరించుకున్నారు.

## అంబేద్కర్ 135వ జయంతి శోభాయాత్ర వాల్ పోస్టర్ ఆవిష్కరించిన ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్

**వేములవాడ/ప్రజాదివాస్ ఏప్రిల్ 11**నవభారత నిర్మాత డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ 135వ జయంతి సందర్భంగా వేములవాడ డివిజన్ కేంద్రంలో నిర్వహించనున్న అంబేద్కర్ శోభాయాత్ర వాల్ పోస్టర్ను ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ శనివారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడు తూ, డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ 135వ జయంతి పురస్కరించుకొని ఏప్రిల్ 14న సాయంత్రం 5 గంటలకు వేములవాడ డివిజన్ కేంద్రంలో ఘనంగా శోభా యాత్ర నిర్వహించనున్నట్లు తెలిపారు. వేములవాడ తిప్పాపురంలోని అంబేద్కర్ వి గ్రహం వద్ద నుంచి ప్రారంభమయ్యే ఈ శోభాయాత్ర కోరుట్ల బస్టాండ్ మీద ుగా టెంపుల్ వద్ద గల డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ విగ్రహం వరకు కొనసా గుతుందని పేర్కొన్నారు. అనంతరం అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించి, కేక్ కట్ చేసి జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించనున్నట్లు తెలిపారు. అంబేద్కర్ ఆశయాలను యువతలో




చాటిచెప్పేందుకు ఈ కార్యక్రమం నిర్వహిస్తున్నామని నాయకులు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పులి రాంబాబు గౌడ్, అరుణ్ తేజ చారి, దొబ్బల ప్రవీణ్, భానోత్ నరేష్ నాయక్, జింక శ్రీధర్, పోకల సాయి, మైలారం రాము స్థానిక ప్రజాప్రతినిధులు, నాయకులు, అంబేద్కర్ సంఘాల ప్రతినిధులు తాతను పాల్గొన్నారు